క్లుప్తంగా

అన్నివిధాలా ఆదుకుంటాం

మక్తల్: జూరాల బ్యాక్‌వాటర్ కింద ముంపునకు గురైన బాధితులను ప్రభుత్వపరంగా అన్నివిధాలా ఆదుకుంటామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిద్దం దత్తు అన్నారు. మంగళవారం బాధితులను కలిసి మాట్లాడారు.

రాజ్యాంగ గ్రంథాన్ని పంపిణీ చేయాలి

నారాయణపేట టౌన్: రాజ్యాంగ గ్రంథాన్ని అందరికీ అందించాలని ధర్మ సమాజ్ పార్టీ అధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ డేవిడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లు, తహసీల్దార్ల వినతిపత్రాలను అందించామన్నారు. ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగ గ్రంథాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోకన్వీనర్ ఈశ్వర్, జిల్లా మహిళా నాయకురాలు సూర్యకళ, మక్తల్ మండల అధ్యక్షుడు ఓబులేష్, నాయకులు సంజీవ్‌కుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

కొరంపల్లి మైసమ్మ జాతర

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారం శివారులోని కొరంపల్లి మైసమ్మ తల్లి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం భక్తిశ్రద్ధలతో జల్దిబిందె ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, అలంకరణ, మహామంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక చౌడేశ్వరీ మాత ఆలయం నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు.

నిధుల కేటాయింపు

ధన్వాడ: మండలంలోని కొండాపూర్ ఉన్నత పాఠశాలకు జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.3 లక్షలు కేటాయించినట్లు జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు వాహీద్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొండాపూర్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో జిల్లా పరిషత్ నిధులను కేటాయించామన్నారు. అలాగే మండలానికి జిల్లా పరిషత్ నిధులు భారీ స్థాయిలో కేటాయింపులు జరుపుతున్నామని, మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు, పేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండారెడ్డి, నాయకులు నసీర్ తదితరులు ఉన్నారు.

సర్వేయర్ సస్పెండ్ సరైనదే..

నారాయణపేట టౌన్: మండల రెవెన్యూ సర్వేయర్ మల్లేష్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష సస్పెండ్ చేయడం సరైందేనని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్‌యాదవ్ ఒక ప్రకటనలో మంగళవారం అన్నారు. సర్వేయర్ సస్పెండ్ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సర్వేయర్‌తో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రాయి తొలగిస్తే, రాయి పాతితే డబ్బులు లాగి ఇరువైపులా వారిని సమస్య పరిష్కరించకుండా ఇబ్బందులు పెట్టారని అసహనం వ్యక్తం చేశారు. సర్వేయర్ మల్లేష్‌ను సస్పెండ్‌తో సరిపెట్టకుండా అక్రమ ఆస్తులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.


రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

కృష్ణా: మండల పరిధిలోని నల్లగట్టు ప్రాంతంలో ద్విచక్ర వాహనం, కారు ఢీ కొని ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన విజయ్, అజయ్‌లు ద్విచక్రవాహనంపై నల్లగట్టు మారేమ్మ దేవత ఆలయానికి వెళ్తున్నారు. అదేసమయంలో మాగనూర్ నుంచి కృష్ణావైపు వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులకు మాగనూరు ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యుల సూచనమేరకు మెరుగైన వైద్యం కోసం రాయచూర్‌లోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

దళారులను ఆశ్రయించొద్దు

నర్వ: రెవెన్యూ సమస్యలపై దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నూతన తహసీల్దార్ రాజగణేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టి మాట్లాడారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

యథేచ్ఛగా మట్టి తరలింపు



మక్తల్: అనుమతులు లేకుండా మండలంలో మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. మంగళవారం భూత్పూర్ నుంచి కల్వాల, ఇతర గ్రామాలకు యథేచ్ఛగా తరలిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేయాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

డెంగీ నివారణే లక్ష్యం



మాగనూర్‌లో డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

మాగనూర్: జాతీయ డెంగీ దినోత్సం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వరకు సిబ్బంది డెంగీ అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి చుట్టూ నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, వృథా నీరు ఉండటం వలన దోమలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు యాదమ్మ, సీహెచ్‌ఓ సాయిబాబా, ల్యాబ్ టెక్నీషియన్ అజయ్, ఏఎన్ఎంలు వేదవతి, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్వ: డెంగీని పూర్తిగా తరిమేద్దామని నర్వ పీహెచ్‌సీ వైద్యులు డా. కేశవ్ అన్నారు. మంగళవారం నర్వలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డెంగీ వ్యాప్తి చెందకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలు, ఆవరణలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ప్రభాకర్‌జెట్టి, సూపర్‌వైజర్ వెంకటనర్సమ్మ, ఏఎన్ఎంలు రమేష్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరికల్: డెంగీతో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా మంగళవారం మరికల్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇందిరాగాంధీ చౌరస్తాలో డెంగీ నివారణ కోసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, సిబ్బంది బస్వరాజ్, అరవింద్, సత్యనారాయణ, రాజేష్, ఆశా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని ఊట్కూరు, పులిమామిడి ప్రభుత్వ ఆస్పత్రుల ఆధ్వర్యంలో డెంగీ వ్యాధిపై ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.వంశీకృష్ణ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నీటి గుంటలను పూడ్చివుయాలని అన్నారు. పులిమామిడి సర్పంచ్ చిన్న సూరయ్యగౌడ్, ఉపసర్పంచ్ ఇబాదూర్‌రహమాన్, డా.సాయిరాం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ధన్వాడ: పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని దోమలను నిర్మూలించి డెంగీని నివారిద్దామని మంగళవారం మండల కేంద్రంలో పీహెచ్‌సీ నుంచి ఆశా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది కళ్లప్ప, ఆశా కార్యకర్తలు ఉన్నారు

మద్దూరు: జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మద్దూరు ప్రభుత్వాస్పత్రి నుంచి పాతబస్టాండ్ మీదుగా కొత్తబస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి శ్రీలత, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ సుమన, హెచ్‌ఈఓ హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: డెంగీ వ్యాధిని నివారిద్దామని అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం దగ్గర ఆయన జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. వీర సావర్కర్ చౌరస్తాలో వైద్య సిబ్బందితో డీఎంహెచ్‌ఓ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాంమనోహార్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ శైలజ, ఎన్‌సీడీ పీఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, డాక్టర్ బాలాజీ, ఎస్‌యూఓ అశోక్, గోవిందరాజు, పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న సీఐ

దామరగిద్ద: నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ రవిబాబు, ఏఈ అరవింద్, ఎస్ఐ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో వారు రికార్డులను పరిశీలించారు. నకిలీ ఎరువులు, పురుగుమందులు అమ్మితే చట్టపరంగా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతకుముందు, మండలంలోని మొగుల్‌మడ్క, లోకూర్తి, అన్నాసాగర్ గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. నేరాలు, తగాదాలు లేకుండా శాంతియుతంగా ఉండాలని కోరారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోస్గి: రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని ఏఓ శరత్ చంద్రా, ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు కలిసి ఆకస్మిక తనిఖీలు చేశారు. దుకాణాల్లో నిల్వ ఉన్న స్టాక్, స్టాక్ రిజిస్టర్‌లో నమోదైన వివరాలు పరిశీలించారు.

నారాయణపేట రూరల్: నిబంధనలు ప్రకారమే విత్తనాలు, ఎరువులు విక్రయించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు, అధికారులు హెచ్చరించారు. మంగళవారం జిల్లాలోని నారాయణపేట, కోస్గి, మరికల్, దామరగిద్ద మండల కేంద్రాలోని సీడ్స్, ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా తనిఖీల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మహిళా రెజ్లర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం



ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న పీఓడబ్ల్యూ నాయకులు

నారాయణపేట టౌన్: రెజ్లింగ్ మహిళా క్రీడాకారులపై వేధింపులకు పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి సౌజన్య డిమాండ్ చేశారు. మంగళవారం పీఓడబ్ల్యూ , పీవైఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా క్రీడాకారులను వేధిస్తున్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్‌ను డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్ష పదవి నుంచి తక్షణమే తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో నలుమూలల నిత్యం భారతమాతల వంటి మహిళలపై అత్యాచారాలు, హత్యలకు ఒడిగడుతున్న నిందితులను కాపాడుతున్నది కేంద్ర ప్రభుత్వమే అని ఆరోపించారు. న్యాయం కోసం ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్ల ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి నరసింహులు, పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, సునీత, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి సలీం, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

ఊట్కూరు: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి తండాలో మంగళవారం విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రైతు రామునాయక్ సంబంధించిన పాడి ఆవు గ్రామ సమీపంలో మేత మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి డా మహాదేవ్ ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. పాడిఆవు రూ.40 వేలు ఉంటుందని బాధితుడు తెలిపాడు. బాధిత రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

‘ఉపాధి’ కూలి రేట్లు పెంచాలి



తిర్మలాపూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు గిట్టుబాటు అయ్యే విధంగా కూలి రేట్లు పెంచాలని ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హాజిమలాంగ్, వెంకట్రాములు డిమాండ్ చేశారు. మండలంలోని తిర్మలాపూర్‌లో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. కార్యక్రమంలో సంజీవ్, బస్సప్ప, బాలప్ప, నేపాల్ పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలు చెల్లించాలి..

ఉపాధి హామీ కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. మండలంలోని జిలాల్‌పూర్, బైరంకొండ గ్రామాల్లో ఉపాధి కూలీలతో కలిసి ప్లకార్డులు చేతపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. పని చేసిన 14 రోజుల్లో డబ్బులు చెల్లించాలని నిబంధన ఉన్నా ఎక్కడ అమలు జరగడంలేదని మండిపడ్డా. కార్యక్రమంలో నారాయణరెడ్డి, భీంషప్ప, శివకుమార్, దేవేంద్రప్ప, మాలమ్మ, స్వాతి, లక్ష్మి, అనంతమ్మ పాల్గొన్నారు.

కనీస వేతనాలు అందించాలి..

ధన్వాడ: ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యావర్గ సభ్యుడు వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలంలోని రాంకిష్టాయిపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటికీ పాదయాత్ర కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కనిస వేతనం అందడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్ష్మి, సుజాత రాములమ్మ ఉన్నారు.

త్రైత సిద్ధాంతంతో ఆధ్యాత్మిక శక్తి



త్రైత సిద్ధాంత గ్రంథాలను ఆవిష్కరిస్తున్న ప్రచార కమిటీ సభ్యులు

మరికల్: త్రైత సిద్ధాంత భగవద్గీతతో ఆధ్యాత్మిక శక్తి కలుగుతుందని ప్రబోధ సేవా సమితి ఉమ్మడి జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యుడు నాగ్యా నాయక్ అన్నారు. మండలంలోని రాకొండలో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. అనంతరం గ్రంథాలను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ త్రైత సిద్ధాంత భగవద్గీతను చదివితే వారి జన్మను సార్థకం అవుతుందన్నారు. అనంతరం గ్రంథాలను ఆలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, రాంరెడ్డి, అశోక్, వెంకటేష్, మల్లప్ప, యాదయ్య, రజిత నీలిమ, కౌసల్య పాల్గొన్నారు.

బాధితుడికి ఫోన్ అందజేత

కృష్ణా: మండలంలోని చేగుంట గ్రామానికి చెందిన అశోక్ ఇటీవల తన స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం బాధితుడు అశోక్‌కు పోలీసులు ఫోన్ అందజేశారు. అనతరం ఎస్ఐ విజయభాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

వర్కటం జగన్నాథ్‌రెడ్డికి సన్మానం

మాగనూర్: ప్రజల దాహార్తి తీర్చేందుకు వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగనాథ్‌రెడ్డి గ్రామ సమీపంలోని పెద్ద వాగు నుంచి గ్రామానికి దాదాపుగా రెండు కిల్లోమీటర్ల మేర రూ. 8 లక్షలతో తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేసి మంగళవారం ప్రారంభించారు. దీంతో నీరు పుష్కలంగా రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు జగన్నాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఉపసర్పంచ్ కృష్ణయ్య, నర్సింహ, రమేష్, కిష్టరెడ్డి, మారెప్ప, అశోక్, వెంకటప్ప, వాబయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి సమ్మర్ క్యాంపు

నారాయణపేట: ఈ నెల 18వ తేదీ నుంచి సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తునట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం సింగారం చౌరస్తా సమీపంలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎంపిక చేయబడిన వలంటర్లతో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. 20 రోజుల పాటు నిర్వహించవలసిన రోజు వారి కార్యక్రమాలను వివరించారు. వేసవి శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేలా ఆయా మండలాల ఎంపీడీఓలు, సెక్రటరీలు, సర్పంచులు చొరవ చూపాలని కోరారు. సమావేశంలో డీఆర్‌డీఏ గోపాల్‌నాయక్, సీపీఓ గోవిందరాజన్, జెడ్పీ సీఈఓ జ్యోతి, ఏఎంఓ విద్యాసాగర్, అధికారులు పాల్గొన్నారు.

మండలం చేసే వరకు ఉద్యమం

నారాయణపేట రూరల్: కోటకొండను మండలంగా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని సర్పంచ్ విజయలక్ష్మి స్పష్టం చేశారు. మండలంలోని కోటకొండలో నిర్వహిస్తున్న రిలేదీక్షలు 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం దీక్షను సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. వెనకబడిన ప్రాంతంగా మిగిలిపోయిన కోటకొండను మండలంగా మార్చి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం తదితర విషయాల్లో హైస్కూల్, పీహెచ్‌సీలు ఎన్నో ఏళ్లుగా నడుస్తున్నాయని చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్ అందుబాటులో ఉందన్నారు. ఎంపీటీసీ అనసూయ, శ్రీనివాసులు, ప్రవీణ్, ప్రభంజన్‌రావు, నర్సింహులు, సౌజన్య, నర్సిరెడ్డి, రామకృష్ణ, రాములు, మురళీ, రాఘవేంద్ర, హన్మంతు, దస్తప్ప, కాశప్ప, జనార్దన్, రమేష్, అంజి పాల్గొన్నారు.

ముగిసిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

నారాయణపేట టౌన్: మతోన్మాదం కారణంగా దేశం పెను ప్రమాదంలో పడుతోందని సీపీఐ రాష్ట్ర నాయకులు భూపాల్, రామిరెడ్డి అన్నారు. రెండు రోజుల నుంచి జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ స్వామి ఆలయ అవరణంలో జరుగుతున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి హాజరై మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనను వ్యతిరేకించాలన్నారు. రాజకీయ శిక్షణ తరగతుల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రాం, అంజిలయ్యగౌడ్, జోషి, శివకుమార్, కాశప్ప, అశోక్, రామకృష్ణ, హన్మంతు, పాల్గొన్నారు.

యువక మండలి సభ్యులను అవమానించడం తగదు

మరికల్: యువక మండలి భవనంలో కనీస సౌకర్యాల కోసం ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అందజేసిన రూ. 2.50 లక్షల ప్రొసీడింగ్‌ను మాజీ యువక మండలి అధ్యక్షుడు ఆంజనేయులు అందుకోవడం పద్ధతి కాదని ప్రస్తుత అధ్యక్షుడు రవికిరణ్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర అన్నారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ కొత్తగా ఎన్నుకున్న యువక మండలి అధ్యక్షుడు ఉండగానే మాజీ అధ్యక్షుడు ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యేతో ప్రొసీడింగ్ అందుకోవడం తమను అవమానించడమేనని మండిపడ్డారు. ఆయనకు ఇంకా పదవిపై వ్యామోహం ఉండటం వల్లే ఇలా చేస్తున్నాడని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. యువక మండలి సలహాదారులు ఈ విషయంపై స్పందించి ఆయనపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

క్విజ్ పోటీలు విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వాకిటి శ్రీహరి

మక్తల్: రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ ద్వారా క్విజ్ పోటీలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. 16–35 సంవత్సరాల యువతీ, యువకులు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు సెల్: 7661899899 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. విజేతలకు ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ఎలక్ట్రిక్ బైక్ బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం యూత్ డిక్లరేషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నర్సిములు, నారాయణ, గణేష్‌కుమార్, రవికుమారన్, శ్రీకాంత్, ఓబులేస్, తదితరులు పాల్గొన్నారు.

నర్వ: యూత్ డిక్లరేషన్‌ను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ యువత శక్తిని మేల్కొలిపేందుకు పోటీ పరీక్షలు ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు బహుమతులు ల్యాప్‌ట్యాప్, స్మార్ట్‌ఫోన్, ఎల్లక్ట్రిక్ స్కూటర్‌లు, ఇవేకాక 40కి పైగా వస్తువులను అందజేస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు 1 జూన్ వరకు 7661899899 ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. సమావేశంలో డీసీసీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, నాయకులు నీరజ్, శరణప్ప, మహేష్, బీసం రవి, తదితరులున్నారు.

ప్రతి కార్మికుడికి వైద్య పరీక్షలు



కంసాన్‌పల్లిలో పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

దామరగిద్ద: రాష్ట్రంలో భవన నిర్మాణ, ఇతర గుర్తింపు కార్డు కలిగిన కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గురునాథ్‌గౌడ్, సీఎస్సీ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ నహీం అన్నారు. మంగళవారం మండలంలోని కంసాన్‌పల్లిలో గుర్తింపు కార్డు కలిగిన 80మంది భవన నిర్మాణ కార్మికులకు 20 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు క్లిష్ట పరిస్థితుల్లో పనిచేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ముందుస్తుగా వ్యాధులను గుర్తించేందుకు సీఎస్‌సీ ద్వారా కార్మికులకు పరీక్షలను చేపట్టి ఆరోగ్య రక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పరీక్ష ఫలితాల్లో వ్యాధులకు గుర్తించి అవసరమైన ఆరోగ్య శ్రీ, ద్వారా చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ప్రతి కార్మికుడు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కిష్టప్ప, ఆంజనేయ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకట్రాములు, ఫకీరప్ప, కనకప్ప అంజప్ప, నర్సిములు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నిలువరించాలి



మాట్లాడుతున్న నాయకులు

దామరగిద్ద: ప్రమాదాలకు నిలయమైన రోడ్డు మలుపుల్లో సూచిక బోర్డులో ఏర్పాటు చేయడంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ రాఘవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అంజిలయ్యగౌడ్ సమక్షంలో మంగళవారం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నుంచి మద్దూర్ వెళ్లే ప్రధాన రహదారి మలుపు ప్రమాదభరితంగా ఉందన్నారు. ఇటీవల ఓ వ్యక్తి ప్రమాదానికి గురై మృతి చెందాడని వాపోయారు. గతంలోను ఓ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరగుతున్నాయని ఆరోపించారు. అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివప్ప, వెంకటయ్య, అరుణ్, ముస్తాపేట్ అయ్యవారిపల్లి, దేశాయ్‌పల్లి యువకులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

● ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



మద్దూరులో క్రీడాకారులతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూరు: గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహించేందుకు సీఎం కప్ 2023 నిర్వహిస్తునట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ క్రీడా మైదానంలో మండల స్థాయి క్రీడా పోటీలను జిల్లా క్రీడాధికారి కృష్ణామాచారీతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, సర్పంచ్‌లు అరుణ, వీరారెడ్డి, తహసీల్దార్ చింతరవి, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీటీసీ వెంకటయ్య, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: నూతన మండల కేంద్రం గుండుమాల్ జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అంతకుముందు కోస్గి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఇసుక బావిలో ఏర్పాటు చేయనున్న పార్కు పనులను, చౌడేశ్వరి దేవి ఆలయానికి సంబంధించిన రోడ్డు స్థలాన్ని పరిశీలించారు. పట్టణంలో నూతనంగా ఏర్పాటైన రేషన్ దుకాణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మధుకర్ రావు, జిల్లా క్రీడల అధికారి కృష్ణమాచారీ, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ శ్యాసం రామకృష్ణ, కౌన్సిలర్లు బాలేష్, మాస్టర్ శ్రీను, నాయకులు మ్యాకల రాజేష్, గందె ఓం ప్రకాష్, వెంకట్ నర్సిములుతోపాటు పలువురు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: మండలం కొల్లంపల్లి జెడ్పీ గ్రౌండ్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాపోటీలు మంగళవారం ముగిశాయి. విజేతలకు సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపీటీసీ దామోదర్‌రెడ్డి, ఉప సర్పంచ్ వడెప్పలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీఈటీ రమణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ 2023 క్రీడా పోటీల సందర్భంగా ఎంపీడీఓ సద్గుణ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్ల కోఆప్షన్ సభ్యులు వాహిద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొండారెడ్డి, సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌కుమార్, ఈఓపీఆర్‌డీ సుదర్శన్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, నాయకులు చంద్రశేఖర్, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎంపీపీ వనజ, డీవైఎస్ కృష్ణామాచారీ అన్నారు. సీఎం కప్ మండల స్థాయి కబడ్డీ, ఖోఖో క్రీడల్లో పాల్గొని ప్రతిభ చాటిన క్రీడకారులకు, జిల్లా స్థాయికి ఎంపికైన వారికి మెరిట్ సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్, ఎంఈఓ వెంకటయ్య, కమిషనర్ మల్లికార్జున్, పీఈటీ రిటైర్డ్ గోపాలం, ప్రతాప్‌రెడ్డి, రమేష్, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, అంబ్రేస్, పరంజ్యోతి, రాజేశ్వరి, శ్రీలత, ఇబ్రహీం పాల్గొన్నారు.

దామరగిద్ద: చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని డీవైఎస్ఓ కృష్ణమాచారి, ఎంపీపీ నర్సప్ప, సీఐ రవిబాబులు అన్నారు. మంగళవారం మండలంలోని జెడ్పీఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు భీమయ్యగౌడ్, ఎంపీడీఓ శశికళ పీఈటీ వెంకటప్ప, రామకృష్ణ, ఎస్ఐ శ్రీనివాస్‌రావు, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ షెట్టి పాల్గొన్నారు.

ఊట్కూరు: క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అన్నారు. మంగళవారం ఊట్కూరులోని క్రీడల మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. అనంతరం క్రీడలలో గెలుపొందినవారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కాలప్ప, వెంకటయ్య, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.